కీసరగుట్టలో ప్రత్యేక పూజలు

కీసర, డిసెంబర్ 15: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం సెలవుదినం, పౌర్ణమి కావడంతో నగరంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీ ఎత్తున స్వామివారి దర్శనానికి విచ్చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. తెల్లవారు జాము నుంచే ఈ ఆలయంలో భక్తులు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు నేరుగా కాశీవిశ్వేశ్వరాలయం, శ్రీ నాగదేవత, శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. కీసరగుట్టకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం తరపున పూర్తి ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

శివుడి విగ్రహం ప్రతిష్ఠ

ఉప్పల్ కాపు, రెడ్డి శ్మశాన వాటికలో ఆదివారం శివుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. శ్మశాన వాటికలో మరిన్ని అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబ్బ నర్సింహారెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, హనుమంతారెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, షామీర్‌పేట ధర్మారెడ్డి, గిరి రామకృష్ణ, ఉల్పరాజు కంచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. –రామంతాపూర్,డిసెంబర్ 15 :

కిష్టాపూర్‌లో భగవద్గీత ప్రచారం

మేడ్చల్ మున్సిపాలిటీ కిష్టాపూర్‌లో ఆదివారం త్రైత సిద్ధాంతం– ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక సభ్యులు మాట్లాడుతూ మార్గశిర మాసానికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ మాసంలో భక్తి ప్రపత్తులతో ఉండి, దైవభక్తితో గ్రంథ పఠనం జ్ఞాన సముపార్జన చేయాలన్నారు. తద్వారా జీవులు శూన్య మాసమైన ధనుర్మాసంలో గురువును శరణు వేడి శూన్యంగా మిలిగిపోతే ఉత్తరాయణంలో మోక్షంనకు చేరగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు గిరి, సభ్యులు నర్సింహాచారి, కుమార్, జనార్దన్‌రావు, పవన్‌కుమార్, అమరేందర్, మధు, మహేశ్, అజయ్, నీలిమ, విజయ, హారిక, ప్రేమలత, మంజుల, రమ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. –మేడ్చల్, డిసెంబరు 15 :

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, డిసెంబర్ 15 : యోగాతో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం సైనిక్‌పురిలోని పార్కులో భారతీయ యోగా సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. యోగాతో ఆరోగ్యం మెరుగు పడుతుందని అన్నారు. యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం కోసం భారతీయ యోగా సంస్థాన్ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. యోగా శిక్షణకు అనుగుణంగా పార్కులను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. భారతీయ యోగా సంస్థాన్ తెలంగాణ స్టేట్ వెస్ట్ అధ్యక్షుడు ఆర్.ఆర్. యెదు కృష్ణ, సెక్రటరీ రాంజీ, యోగా సంస్థాన్ డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, జోన్ అధ్యక్షుడు పురుషోత్తం రావు, గోవర్ధన్‌రెడ్డి, కేంద్రం ఇన్‌చార్జి శ్రీధర్, రామతులసి, యాంకర్ జ్యోత్స్న, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా మహాపడి పూజ

ఘట్‌కేసర్,డిసెంబర్15: పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలను ధరించిన అయ్యప్ప స్వాములు ఆదివారం పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోచారం చైర్మన్ కొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించి మెట్ల జ్యోతులను వెలిగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాలను ధరించిన అయ్యప్ప భక్తు లు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న చైర్మన్ కొండల్‌రెడ్డి అయ్యప్ప స్వాములు

బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

దీక్షకు సంఘీభావం తెలుపుతున్న ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15: ఘట్‌కేసర్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆర్యవైశ్య సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్ గుప్తా, జిల్లా నాయకులు రవ్వ శరత్‌గుప్తా తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మమత, మండల మహిళా అధ్యక్షురాలు మేఘమాల, కోశాధికారి రవ్వ నవనీత, బిందు పాల్గొన్నారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, రైతు సేవా సహకార సంఘం మండల చైర్మన్ రాంరెడ్డి, మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ రేసు లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్ బండారి ఆంజనేయులుగౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింగ్‌రావు, గోపాల్‌రెడ్డి, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ మారయ్య, న్యాయవాది చంద్రశేఖర్‌గౌడ్, నాగేశ్ సంఘీభావం తెలిపారు. జేఏసీ సభ్యులు ఎండీ సిరాజ్, కమలాకర్, నగేశ్‌గుప్తా, ప్రమోద్ గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, జంగయ్య, యాదగిరి, అశోక్‌గౌడ్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మరక్షణ

విజేతలను అభినందిస్తున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15: ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని డీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో కేఎల్‌బీ, అమికబుల్ అకాడమీల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఓపెన్ తైక్వాండో పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 500 మందికి పైగా తైక్వాండోలో శిక్షణ పొందిన యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. అంతర్జాతీయ వేదికలపై దేశ పతాకాన్ని సగర్వంగా చాటి చెప్పే విధంగా ప్రతి ఒక్కరూ తయారు కావాలని సూచించారు. ఈ సందర్భంగా గెలుపొందిన యువతీ యువకులను అభినందించి బహుమతులను అందజేశారు. ఎంపీపీ వెంట మర్రిపల్లిగూడ మాజీ ఉప సర్పంచ్ నరేశ్, నిర్వాహకులు ఉన్నారు.

మేడ్చల్ మండల ఐద్వా నూతన కార్యవర్గం ఎన్నిక

మేడ్చల్, డిసెంబరు 15 : హింసకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని ఐద్వా కార్యదర్శి వినోద అన్నారు. మేడ్చల్ మండల ఐద్వా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కరువైందన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు లైంగిక దాడికి గురవుతున్నారన్నారు. మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వీటిని అరికట్టడానికి ఉద్యమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు ఉచిత ప్రయాణం కొంత మేరకు పర్వాలేదు కానీ బస్సులు తక్కువగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. బస్సుల సంఖ్యను పెంచాలని, అర్హులందరికీ గృహజ్యోతి అ మలు చేయాలని,

అధ్యక్షురాలు గౌతమి — ప్రధాన కార్యదర్శి అశ్విని

కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని, ఒంటరి మహిళలకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని, ఉచితంగా విద్య, వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా మేడ్చల్ మండల అధ్యక్షురాలిగా గౌతమి, ప్రధాన కార్యదర్శిగా అశ్విని, కోశాధికారిగా శ్రావణి, ఉపాధ్యక్షురాలిగా లత, సహాయ కార్యదర్శిగా జ్యోతిని ఎన్నుకున్నారు. సభ్యులుగా పల్లవి, డాలి, స్వరూప, బాలమణి, భాషమ్మ, లూదియాలను ఎన్నుకున్నారు.

సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సంజీవగౌడ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15: తెలంగాణ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మర్గదర్శకుడని గౌడ సంఘం నాయకులు, ఘనపూర్ మాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్ తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తా వద్ద ఆదివారం ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, పట్టణ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డొంకెనీ భిక్షపతి గౌడ్, కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, సురేశ్ గౌడ్, బొడిగే శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

వెల్‌నెస్ క్లినిక్ ప్రారంభోత్సవం

మేడ్చల్, డిసెంబరు 15 : జీనోమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వెల్‌నెస్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీనోమ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గాంధీ పీసీ కాజా మాట్లాడుతూ ఆయుర్వేదం, అల్లోపతి, నేచురోపతి, హోమియోపతి, వంటి వైద్య సేవలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో 4.3 ఎకరాల స్థలంలో దాతలు, ప్రభుత్వ సహకారంలో సంస్థ పరిశోధన ప్రాజెక్టును కూడా ప్రారంభిస్తామని తెలిపారు. జెనిటిక్స్, ఫోరెన్సిక్ సైన్సెస్, గట్ మైక్రో బయో పరిశోధన కోసం ఆధునిక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వీఆర్‌రావు, డాక్టర్ తంగరాజ్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ సంధ్య, డాక్టర్ రాజేశ్వర్‌రావు, డాక్టర్ సుగుణాకర్‌లు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న జీనోమ్ ఫౌండేషన్ ఎండీ గాంధీ, వైద్యులు

ఆర్‌కే గోదాంలో అగ్ని ప్రమాదం

మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

శామీర్‌పేట, డిసెంబర్ 15 : ఉప్పర్‌పల్లి ఆర్‌కే గోదాంలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. తూంకుంట మున్సిపాలిటీలోని ఉప్పర్‌పల్లిలో డెకరేషన్ ఆర్‌కే గోదాములు నిర్వహిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ప్రమాద శాత్తు లేబర్ రూమ్ సమీపంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో గోదాములో మంటలు చెలరేగాయి. విషయాన్ని గమనించిన కూలీలు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా అప్పటికే మంటలు ఎగసిపడడంతో శామీర్‌పేట పోలీస్, ఫైర్ స్టేషన్‌ను సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్, ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. రూ.4 లక్షల మేరకు ఆస్తినష్టం జరిగినట్లు సూపర్ వైజర్ విశాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కుమ్మరి సంఘం నేతలు

శామీర్‌పేట, డిసెంబర్ 15 : కుమ్మరి సంఘం అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి దయానంద్, ఉపాధ్యక్షుడు వీరేశం అన్నారు. మూడుచింతలపల్లి మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా కుమ్మరి సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మూడుచింతలపల్లి మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా నెల్లుట్ల బల్‌రామ్, ఉపాధ్యక్షులుగా రుద్రం మధు, ప్రధాన కార్యదర్శిగా కొరిపల్లి నరేశ్, కోశాధికారి నర్సింలు, సలహాదారులుగా మహేశ్, చిన్న సత్యనారాయణ, కరుణాకర్, శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా లక్ష్మణ్, యూత్ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రవి, ఆంజనేయులు, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలి

వనస్థలిపురం, డిసెంబర్ 15 : నియోజకవర్గం సమగ్రాభివృద్ధే లక్ష్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నా రు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవకాశమున్న ప్రతి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలని, దానికి సహకారం అందిస్తామన్నారు. కాలనీ ప్రజలు, మహిళలు, వయో పౌరులు సమావేశాలు నిర్వహించుకోవాడానికి కమ్యూనిటీ హాళ్లు ఉపయోగపడతాయన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నామని పేర్కొన్నారు.

వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

రామంతాపూర్, డిసెంబర్ 15 : సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని రామంతాపూర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారిలో ఉన్న పటేల్ విగ్రహానికి కార్పొరేటర్లు కక్కిరేణి

పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు,కాలనీవాసులు

చేతన హరీశ్, బండారు శ్రీవాణి వెంకట్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం మెడలు వంచిన ధీశాలి వల్లభాయ్ పటేల్ అన్నారు. 530 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లాచారి,ప్రవీణ్,రఘుపతిగౌడ్,ముత్తినేని జగదీశ్,రేవు నర్సింహ,కుమారస్వామి,దయానంద్‌రెడ్డి,పారుపల్లి హనుమంతారావు, శంకర్, అరవింద్ పాల్గొన్నారు.

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో ఉన్న అర్చన కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన పటేల్ విగ్రహానికి నాయకులు పూల మాల వేసి, నివాళులర్పించారు. ఆయన జాతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ రూరల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, నాయకులు, కాలనీ వాసులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, సుధాకర్ చారి, బుచ్చి రాములు, ప్రభాకర్ రెడ్డి, కిషన్ రావు, ప్రేమ్‌కుమార్, హరిబాబు రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంద్రారెడ్డి, రాజు, రామచంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, గంగయ్య, మన్మథరావు,

వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి

కమలాకర్ రెడ్డి, మోహన్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రో కబడ్డీ జూనియర్ విద్యార్థులను కలువనున్న ఎమ్మెల్యే

ఎల్బీనగర్ : ప్రో కబడ్డీ జూనియర్స్ విభాగంలో నాగోలు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించి పోటీలకు వెళ్లేందుకు నాగోలు పాఠశాల ప్రాంగణంలో శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్నారు. ప్రో కబడ్డీ జూనియర్స్ విభాగంలో జనవరి 17న మహారాష్ట్రలోని పూణేకు బయలుదేరుతారు. నాగోలు జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సంఘం (నోసా), ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోనే మ్యాట్స్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులను అభినందించి పోటీల్లో విజయం సాధించేలా ప్రోత్సహించేందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సోమవారం పాఠశాలకు విచ్చేయుచున్నారు. ఎమ్మెల్యేతో పాటుగా ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, నోసా ప్రతినిధులు పాల్గొంటారని హెచ్ఎం లక్ష్మీదేవి తెలిపారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జేఏసీ కమిటీ సభ్యులు

హయత్‌నగర్, డిసెంబర్ 15 : తిరుమల హౌసింగ్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీనివాస వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీలోని 12 కాలనీల నుంచి సహాయ సహకారాలు అందించాలని అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీ సర్వసభ్య సమావేశంలో తీర్మానించినట్లు ఆదివారం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు దేవోజీ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. అనుమగల్ జాయింట్ యాక్షన్ కమిటీకి చెందిన మల్లారెడ్డి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నిక కావడంతో 12 కాలనీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు సన్మానించారని తెలిపారు. ఆలయ నిర్మాణం స్లాబుకు అయ్యే ఖర్చు రూ.3 లక్షలు తానే చెల్లిస్తానని మల్లారెడ్డి ప్రకటించారు. సీఐ నర్సయ్య రూ.51 వేలు విరాళం ప్రకటించారని తెలిపారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు దేవోజీ నాయక్, జనరల్ సెక్రటరీ మాదగోని రమేశ్, ఆలయ అధ్యక్షుడు కొల శ్రీనివాస్, జేఏసీ సభ్యులు వీరస్వామి, వీరభద్రారెడ్డి, పి.శ్రీనివాస్, వెంకట రెడ్డి, వీరబాబు, రవీందర్ రెడ్డి, రాములు, ఉపేందర్ రెడ్డి, వెంకట నర్సయ్య, వెంకట రామయ్య, పుల్లారావు, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహాచారి, మల్లేశ్ పాల్గొన్నారు.

సజావుగా గ్రూప్ 2 పరీక్షలు

ఘట్‌కేసర్,డిసెంబర్15: మొదటి రోజు గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిగాయి. శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో 2 కేంద్రాలు, నల్ల నర్సింహారెడ్డి, ప్రిస్టన్ ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు, అనురాగ్ యూనివర్సిటీలో పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పోచారం సీఐ రాజు వర్మతో కలిసి ఏసీపీ చక్రపాణి పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

కీసర, డిసెంబర్ 15: కీసర మండలం చీర్యాల్‌లోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం వద్ద ప్రతిరోజు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత నెల రోజుల నుంచి ఇక్కడ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమం జనవరి 5వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గురుస్వాములు తెలిపారు.

అంతర్జాతీయ ఫిట్‌నెస్

పోటీలకు మేడ్చల్ వ్యక్తి

మేడ్చల్, డిసెంబరు 15 : అంతర్జాతీయ స్థాయి ఫిట్‌నెస్ పోటీలకు మేడ్చల్ వ్యక్తి ఎంపికయ్యారు. మేడ్చల్ పట్టణంలోని ఎక్స్‌ట్రీమ్ జిమ్ ఫిట్‌నెస్ కోచ్ శంకర్ హైదరాబాద్‌లో జరిగిన మజిల్ మేనియాలో సీనియర్ క్లాసిక్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి, బెంగుళూరులో జరిగిన మజిల్ మేనియా లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపియ్యాడు. అక్కడ అద్భుతమైన ప్రదర్శనతో మొదటి స్థానంలో నిలిచాడు. త్వరలో అంతర్జాతీయ స్థాయిలో జరిగే మజిల్ మేనియా ఇండియా ఆసియా పోటీల్లో పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అక్కడ కూడా తన సత్తా చాటి మొదటి స్థానంలో నిలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

డీజే సౌండ్‌ను సీజ్ చేసిన పోలీసులు

జవహర్‌నగర్, డిసెంబర్ 15: ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అత్యధికంగా డీజే సౌండ్ పెట్టడం చట్టవిరుద్ధమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య హెచ్చరించారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రేణుకా ఎల్లమ్మ కాలనీలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ రేణుకా ఎల్లమ్మకాలనీలో చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగించేలా శనివారం రాత్రి కొంతమంది అత్యధికంగా డీజే సౌండ్‌ను పెట్టుకుని డ్యాన్సులు చేస్తున్నట్లు స్థానికులు 100కు డయల్‌కు చేశారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు... డీజే బండి యజమాని సంపత్, ఆర్గనైజర్ దేవయ్యలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుక్కొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించి అద్భుతాలు సృష్టించిన మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ లోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఆదివారం శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్–2024ను నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. చౌదరి తదితరులు పాల్గొన్నారు. –ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 15: